క్లుప్తంగా

లక్ష మెజార్టీ వచ్చేలా కృషి చేయాలి



డిచ్‌పల్లి: నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో లక్ష మెజార్టీ వచ్చేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో శనివారం రూరల్ నియోజకవర్గంలోని బూత్ లెవల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెండు రోజులు కార్యకర్తలు కష్టపడి పని చేస్తే రూరల్‌లో పార్టీ అభ్యర్థికి మెజార్టీ సాధ్యమవుతుందన్నారు. శనివారం సాయంత్రంతో ప్రచారం ముగిసిందని, ఆదివారం పార్టీ కండువా, కరపత్రాలు లేకుండా ఇంటింటికీ వెళ్లి జై శ్రీరాం అంటూ ప్రచారం చేయాలన్నారు. బీజేపీ రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, వెంకటరమణ, నాయుడి రాజన్న, జగన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,ఆనంద్, కిషన్‌నాయక్,రవీందర్‌గౌడ్, సందీ ప్, సురేష్, పరశురాం నాయక్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ యోగా, తైక్వాండో నేర్చుకోవాలి



నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ యోగా, తైక్వాండో తప్పక నేర్చుకోవాలని జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు, తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్ సూచించారు. నగరంలోని వినాయక్ నగర్‌లోగల బస్వాగార్డెన్‌లో శనివారం జేసీఐ ఇందూర్, తైక్వాండో అసోసియేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో యోగ, తైక్వాండో శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరోగ్య రక్ష యజమాని, యోగా శిక్షకురాలు ఐశ్వర్య హాజరై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం మనోజ్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే నిత్య జీవితంలో యోగా, తైక్వాండో శిక్షణ ఎంతో అవసరమన్నారు. బంధన్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్, జైపాల్, నాగేందర్ పాల్గొన్నారు.

ప్రజల్ని నిలువు దోపిడీ చేసింది



ధర్పల్లి: కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఎన్నికల్లో ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు శివాజీ, బాలయ్య, భూమేష్, గులాం హుస్సేన్, సంజీవ్, కృష్ణ ,పద్మ, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బైక్ ర్యాలీ



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక్, రేకులపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని నినాదాలు చేశారు. నాయకులు అశోక్, జలం, ప్రతాప్ గౌడ్, సంతోష్ రెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

దేవుడు, మతం పేరుతో రెచ్చగొట్టడం సరికాదు

ఖలీల్‌వాడి: బీజేపీ నేతలు దేవుడు, మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం సరికాదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. ప్రజలు ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బీజేపీని ఓడించి, దేశాన్ని రక్షించాలని కోరారు. నాయకులు గణేష్, సంధ్యారాణి, విఠల్, రమేష్, లలిత, అమూల్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

సిరికొండ: మండలంలోని దుప్యతండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ వారికి కండువాలు వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు మోహన్, రాజు రాజేందర్, గంగారెడ్డి, మదన్, లస్కర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి పలువురు..

ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె, సిర్నాపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం బీజేపీలో చేరారు. వారికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ పార్టీ కండువాలు కప్పి, బీజేపీలోకి ఆహ్వానించారు. నాయకులు రాజన్న, శ్రావన్, రాజలింగం, సక్కి సత్యనారాయణ ఉన్నారు.

డ్రైయినేజీలు అస్తవ్యస్తం

- నగర శివారులో కాలువలు లేక రోడ్డుపక్కన పారుతున్న మురుగునీరు
- పేరుకుపోతున్న వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు





పాంగ్రా రోడ్డు పక్కన ప్రవహిస్తున్న మురుగునీరు



నగరంలో వ్యర్థాలతో నిండిపోయిన డ్రైయినేజీ

నిజామాబాద్ రూరల్: నగర శివారు ప్రాంతాలైన పాంగ్రా, మాధవనగర్ ప్రాంతాల్లో డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా మారాయి. పలుచోట్ల మురుగుకాలువలకు సీసీ నిర్మాణాలు లేకపోవడంతో నీరంతా పరిసరప్రాంతాలకు విస్తరిస్తోంది. అలాగే పారిశుధ్య సిబ్బంది డ్రెయినేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించకపోవడంతో నీటి పారకం నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం..

నగర శివారులో వివిధ వాహనాల షోరూంలు భారీగా ఏర్పాటయ్యాయి. కానీ షోరూంల వద్ద ఉన్న అపరిశుభ్ర డ్రెయినేజీల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రెయినేజీలకు సీసీలు లేక రోడ్డుపైనే మురికినీరు ప్రవహిస్తున్నాయి. మురుగుకాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమలకు అవాసాలుగా మారుతున్నాయి. అదేవిధంగా నగరంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద డ్రెయినేజీలో మురుగునీరు కొన్ని నెలలుగా అలాగే నిలిచి ఉంది. బోర్గం వంతెన వద్ద డ్రెయినేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్డు పక్క నుంచి ప్రవహిస్తూ వంతెన కిందికి పారుతుంది. దీంతో స్థానిక ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడటంతోపాటు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నగర శివారులో సీసీ డ్రెయినేజీలు నిర్మించాలని, వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

నగరంలో పారిశుధ్యంపై అధికారులు శ్రద్ధ వహించాలి. నగరంలోని అనేక ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దీంతో ప్రజలు రోగాల బారినపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికైనా నగరంలో సీసీ డ్రెయినేజీలు నిర్మించి, తగిన చర్యలు చేపట్టాలి.

–అశోక్, నగరవాసి

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం



ఖలీల్‌వాడి: నగరంలోని 14వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో ఐఎన్‌టీయూసీ నేత మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి, జీవన్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు శ్రీనివాస్ సాయిలు, గీత, లక్ష్మి, పుష్ప, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ: మండల కేంద్రంతో పాటు న్యావనంది, గడ్కోల్, పెద్దవాల్గోట్, రావుట్ల, కొండూర్, కొండాపూర్, తూంపల్లి, మైలారం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. చేతు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు బాకారం రవి, నర్సారెడ్డి, రాంరెడ్డి, నర్సింగ్, నర్సారెడ్డి, నరేందర్, రమేష్, ప్రసాద్, భాస్కర్, గంగారెడ్డి, రాజారెడ్డి, సదానంద్, లక్ష్మణ్, వినోద్, బాలరాజు, నర్సారెడ్డి, జగన్, శ్రీధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా సీపీఐ(ఎంఎల్)..



ఖలీల్‌వాడి: నగరంలోని సాయినగర్‌లో శనివారం కాంగ్రెస్‌కు మద్దతుగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అలాగే గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, అరుణ, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, నరసక్క,రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

పొలిటికల్ కార్నర్ – ప్రచార పర్వం

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి, ఘనపూర్ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా సీపీఎం(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని వారు కోరారు. జిల్లా కార్యదర్శి ఆకుల పాపన్న, నాయకులు వాసరి సాయినాథ్, దేవస్వామి, గంగాధర్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ: మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇండియా కూటమి అభ్యర్థి జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని వారు ప్రజలను కోరారు. నాయకులు రామకృష్ణ, దామోదర్, రమేష్, సాయారెడ్డి, లింబాద్రి, అనీస్, కిషోర్, మనోజ్ పాల్గొన్నారు.

జోరుగా బీజేపీ శ్రేణుల ప్రచారం



సిరికొండ: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు శనివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా ధర్మపురి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. నేతలు రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, నక్క రాజేశ్వర్, రామస్వామి, దేశ్యానాయక్, సతీష్, బాబురావు, సూరినీడ గోపి, మారుతి, అజయ్, విష్ణు, దాసు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని అన్సాన్‌పల్లి, నల్లవెల్లి గ్రామాల్లో శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కి ఓటు వేయాలని, కేంద్రంలో నరేంద్ర మోదీనీ మూడోసారి ప్రధానిగా ఎన్నుకోవాలన్నారు. నాయకులు నాయి రాజన్న, ఉపాధ్యక్షుడు చిన్ను, కుంట గంగారెడ్డి, మనోహర్, జగత్‌సింగ్, శ్రావణ్ ఉన్నారు.



గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం



సిరికొండ: మండల కేంద్రంతో పాటు కొండాపూర్, మైలారం తదితర గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు శ్రీనివాస్, గంగారెడ్డి, ప్రకాష్, సంతోష్‌రెడ్డి, సంతోష్, రాజారెడ్డి, బాలరాజు, సాయిచరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి: మండలంలోని నర్సింగాపూర్, దూస్‌గాం, నక్కలగుట్ట తండ, నడిమితండా గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మాట్లాడారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు దాసరి లక్ష్మీ నర్సయ్య, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, ఒడ్డెం నర్సయ్య, నీరడి పద్మారావు, నడిపన్న, సుందర్, లింగం, నయీం, యూసుఫ్, ఫైజల్ పాషా, సతీష్‌రెడ్డి, ప్రవీణ్, పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి

నిజామాబాద్‌నాగారం: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని 43, 35వ డివిజన్ పాముల బస్తీ, హమాల్వాడిలో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతు ఆనందపడితే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రోజుకు ఒక రైతు మరణం వార్తలు వినాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత ఎంపీ అర్వింద్ పసుపు బోర్డు పేరుతో ఓట్లు దండుకుందామని చూస్తున్నాడన్నారు. ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, ప్రభాకర్ రెడ్డి, విశాలిని రెడ్డి, అరవింద్‌సింగ్, భాస్కర్, సుజిత్ సింగ్ ఠాగూర్, సత్య ప్రకాష్, రవి చందర్ పాల్గొన్నారు.



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న గణేశ్‌గుప్తా

ఆధ్యాత్మికం..

వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోగల శ్రీదేవీ శ్రీభూదేవీ సహిత వెంకటేశ్వరస్వామి ఆలయ ద్వాదశ వార్షికోత్సవాలు శనివారం రెండోరోజు వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా విజయ గణపతి, అభయాంజనేయస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు ఆలయ ప్రధానార్చకులు రాహుల్ త్రిపాఠి, ఆలయ కమిటీ చైర్మన్ రావుల బ్రహ్మానందం తెలిపారు. ఆలయంలో నేడు ఉమామహేశ్వర స్వామి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, అన్నపూజ, రుద్రహోమం, సాయంత్రం శంకర జయంతి, శివపార్వతుల కల్యాణం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు భారీగా తరలిరావాలని వారు కోరారు.





చంద్రశేఖర్ కాలనీలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు.. ధర్పల్లిలో..

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నిజామాబాద్ రూరల్/ధర్పల్లి/ఖలీల్‌వాడి: నగరంలోని ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అలాగే మాలపల్లిలో పోలీసులు నిర్వహించిన ఫ్లాగ్‌మార్చ్‌లో సీపీ కల్మేశ్వర్ పాల్గొన్నారు. ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు ఉన్నారు. చంద్రశేఖర్ కాలనీలో రూరల్ ఎస్‌హెచ్‌వో చైతన్యరెడ్డి, పోలీసు సిబ్బంది కవాతు (ఫ్లాగ్‌మార్చ్) నిర్వహించారు. ధర్పల్లిలో సీఐ భిక్షపతి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు.



నిజామాబాద్ నగరంలో..



మాలపల్లిలో..

దేశ ద్రోహుల పార్టీ కాంగ్రెస్





నగరంలో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్.. సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే..

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో విజయ సంకల్ప బైక్ ర్యాలీ

సుభాష్‌నగర్: కాంగ్రెస్ దేశద్రోహుల పార్టీ అని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని బొందపెట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల మనుగడకే ప్రమాదం ఉందని, మోదీ ఉన్నంతవరకూ కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. నగరంలోని వినాయక్ నగర్‌లోగల హనుమాన్ చౌరస్తా నుంచి బీజేవైఎం ఆధ్వర్యంలో విజయ సంకల్ప బైక్ ర్యాలీని శనివారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. యువకుల ఉత్సాహం చూస్తుంటే ఇందూరులో మరోసారి కాషాయ జెండా ఎగరడం ఖాయమైనట్లేనని ధీమా వ్యక్తంచేశారు. బీజేవైఎం పార్లమెంట్ ఇన్‌చార్జి సుధామూర్తి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కుమార్‌గల్లి పండు, బీజేవైఎం అర్బన్ అసెంబ్లీ కన్వీనర్ చిరంజీవి, బీజేవైఎం మండల అధ్యక్షులు ఇందూర్ సాయి, సురేష్, రామడుగు భగత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి కొడంగల్‌కేనా సీఎం?..

సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు రూ.200 కోట్లు, నల్గొండకు రూ.వందల కోట్లు కేటాయించి, నిజామాబాద్‌కు ఒక్క రూపాయి అభివృద్ధికి కేటాయించలేదని, ఆయన కేవలం కొడంగల్‌కేనా సీఎం అని ఎమ్మెల్యే ధన్‌పాల్ ప్రశ్నించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి గుడ్డు పట్టుకుని ఊరేగుతున్నాడని ఆరోపించారు. కేంద్రం తెలంగాణకు ఏం ఇచ్చిందో చెప్పడానికి తాను సిద్ధమని, రేవంత్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఆదివారం తన జన్మదినం సందర్భంగా 13న జరిగే పోలింగ్‌లో ప్రతి బూత్‌తో వందశాతం ఓట్లు వేసేలా బూత్ కార్యకర్తలు పని చేయాలని, అదే తనకు బహుమతిగా భావిస్తానని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, కార్పొరేటర్లు పంచరెడ్డి ప్రవళిక, సాయివర్ధన్, మెట్టు విజయ్, ఆకుల శ్రీనివాస్, పంచరెడ్డి శ్రీధర్, ఆనంద్, పవన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పాత డిజైన్ ప్రకారమే 21వ ప్యాకేజీ పనులు





మంచిప్పలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే..

- బీజేపీ మత రాజకీయాలు చేస్తోంది
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాళేశ్వరం ప్రాజెక్ట్ 21వ ప్యాకేజీ పనులు పాత డిజైన్ ప్రకారమే చేపట్టి మిగతా ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పష్టంచేశారు. రీ డిజైన్‌కు వ్యతిరేకంగా ఉద్యమించిన వారిపై నమోదైన కేసులను సీఎం దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయిస్తానని హామీనిచ్చారు. మండలంలోని మంచిప్పలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధిహామీ కూలీలతో ఆయన మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడిని గెలపించాలని కోరారు. ముప్ప గంగారెడ్డి, బాడ్సి శేఖర్ గౌడ్, సాయిరెడ్డి, గోర్కంటి లింగం, మోహన్‌రెడ్డి, గంగాప్రసాద్, ముత్యంరెడ్డి, రాజేష్, వెంకట్రాం, సాయిరాం, శంకర్, డాన్ శ్రీను, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

మోపాల్ మండలంలోని బాడ్సి, చిన్నాపూర్ గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,800	వెండి (కిలో)	86,000
22 క్యారెట్స్	67,200	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	70	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ప్రతినిధి-2 (తెలుగు)-10.45. 4.30. 10.30 కృష్ణమ్మ(తెలుగు)- 1.35. ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-7.30
స్క్రీన్-2	ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)- 1.40 బాక్(తెలుగు)- 4.30 కృష్ణమ్మ(తెలుగు)-7.30. 10.30
స్క్రీన్-3	కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (ఇంగ్లీష్)-10.50. కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (తెలుగు)- 1.45.4.40.7.30.10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బాక్ (తెలుగు) - 4.35. కృష్ణమ్మ (తెలుగు) - 1.40. 7.45. 10.40
స్క్రీన్-2	కృష్ణమ్మ (తెలుగు) - 11.00. 1.50. 7.20. 10.10. ప్రతినిధి-2 (తెలుగు)-4.40
స్క్రీన్-3	శ్రీకాంత్ (హిందీ)- 10.25. 1.25. 7.20. 10.20 ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-4.25
స్క్రీన్-4	ప్రతినిధి-2(తెలుగు)-10.40. 7.35. 10.30. ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)- 1.35. ప్రసన్నవదనం(తెలుగు)-4.30
దేవి	టిల్లు స్క్వేర్(తెలుగు)-11.15.2.15 ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-6.15.9.15
నటరాజ్	కింగ్ డమ్ ఆఫ్‌ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్(తెలుగు)
లలితామహల్	ప్రతినిధి-2(తెలుగు)
విజయ్	కృష్ణమ్మ (తెలుగు)